క్లుప్తంగా

కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



మరికల్: మండల కేంద్రానికి చెందిన సూర్యప్ర కాష్‌ను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ఆదివారం పరామ ర్శించారు. ఐదే నేదర్శంలో దుకాణాలను మూయించి బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్లి పరామ ర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పత్తిని విక్రయించేందుకు ప్రత్యేక యాప్

నర్వ: రైతులు పత్తి పంటను సులభంగా విక్ర యించేందుకు సరికొత్త యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిందని ఏఓ అఖిలారెడ్డి తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు నేరుగా స్లాట్ బుక్ చేసుకొని పంటను విక్రయించవచ్చ న్నారు. ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఆధార్ కార్డుతో మొబైల్ నంబర్‌ను అనుసం ధానం చేసుకోవాలన్నారు. పత్తి పండించిన రైతులు సంబంధిత గ్రామాల ఏఈఓలను కలిసి మొబైల్ నంబర్ సరిచూసుకోవా లన్నారు. మొబైల్ నెంబర్ లింకు కాకుంటే స్లాట్ బుక్ చేసుకోలేరన్నారు. రైతులు ఏఈ ఓలను సంప్రదించి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉమ్మడి జిల్లా సైక్లింగ్ పోటీలు ప్రారంభం



మక్తల్: పట్టణంలో ఉమ్మడి జిల్లా సైక్లింగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. సైక్లింగ్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపాలం ఆధ్వర్యం లో ఆదివారం విద్యార్థులకు పోటీలను డాక్టర్ మణికంఠ గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదు వుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వా లన్నారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోళ్ల వెంకటేష్, రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గోపాలం తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వ నిర్మించాలి



ఊట్కూరు: బిజ్వార్ గ్రామంలోని అంజనేయ స్వామి దేవాలయ సమీపంలో మురుగు కా ల్వలు లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నా రు. కాల్వలు లేకపోవడంతో దేవాలయం ముందే మురుగు నీరు ప్రవహిస్తుందని, దు ర్వాసన వస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదని భక్తులు వాపోతున్నారు. రాత్రివేళలో దోమల బెడద అధికంగా ఉంటున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మురుగు కాల్వ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

మున్నూరుకాపు గ్రామ కమిటీల ఎన్నిక



నర్వ: మండలంలోని యాంకి, బెక్కర్‌పల్లి గ్రామాల నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు పోతిరెడ్డి హన్మంతరెడ్డి తెలిపారు. యాంకి గ్రామ అధ్యక్షుడిగా దామో దర్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులుగా ఆనంద్, రామాంజనేయులు, లక్ష్మయ్య, వెంకటన్న, చి న్న హన్మంతు, మల్లారెడ్డి అలాగే బెక్కర్‌పల్లి గ్రామ అధ్యక్షుడిగా జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులుగా వెంకటరెడ్డి, రఘుపతి రెడ్డి, రాంరెడ్డి తదితరులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సమావేశంలో నాయకులు రాజా రెడ్డి, సంజీవరెడ్డి, రాంరెడ్డి, జనార్దన్‌రెడ్డి, కుర్మా రెడ్డి, రైతుల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం ఎన్నిక

గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని తల్పు నూరు గ్రామంలో ఆదివారం నూతన అంబే డ్కర్ యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గురుగాల కుర్మయ్య, ఉపాధ్యక్షు డిగా బోడక్రిష్ణ, ప్రధానకార్యదర్శిగా బూడిద దేవేందర్, కోశాధికారిగా కేతెపల్లిరాజు, సలహా దారులుగా చిన్నరాములు, కుంటిమదు, ప్రధాన కార్యదర్శులుగా వేణు, కల్యాణ్‌కిరణ్, రాజేందర్‌ను ఎన్నుకున్నారు.

ప్లాస్టిక్ వద్దు.. మట్టి పాత్రలు ముద్దు



రోడ్డు పక్కన కుండలు, ప్రమిదలు అమ్ముకుంటున్న కుమ్మరులు

- ప్లాస్టిక్ వినియోగం వైపే యువత మొగ్గు
- పర్యావరణానికి ముప్పు తప్పదంటున్న నిపుణులు
- మట్టి పాత్రలు వినియోగించాలి

నారాయణపేట టౌన్: ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో మట్టితో తయారు చేసే గృహోపకరణాలతో పాటు వంట పాత్రలు, ఇత రత్ర వస్తు సామగ్రికి ఆదరణ కరువైంది. నేటి యువత కూడా పాల ప్యాకెట్లు, కూరగాయలు, కిరాణా సరుకులు కొనడానికి వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్లపై ఆధారపడడంతో పాటు ప్లాస్టిక్ సామగ్రిని అధికంగా వినియోగిస్తుండడంతో మట్టి పాత్రలు తయారుచేసే కుమ్మరుల భవిష్యత్ అగమ్య గోచరం గా తయారయింది.

మట్టి కుండలకు చెల్లు...

ప్రతి కుటుంబంలో శుభకార్యం లేదా అశుభం జరిగినా మట్టికుండలు వాడటం సంప్రదాయం. అలాగే ప్రతి పండుగకు కుమ్మరులు మట్టితో తయా రుచేసిన పాత్రలను వినియోగించేవారు. ప్రస్తుతం పెరుగుతున్న పాశ్చాత్య ధోరణి వల్ల పట్టణాల్లో మట్టి కుండలను వాడటం లేదు. ఎంతసేపు కుక్కర్లు, ఇతర ప్లాస్టిక్ సామగ్రి వాడుతుండడంతో కోరి రోగాలు తెచ్చుకుంటున్నారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం పెరిగిపోవడంతో నేల కాలుష్యంతో పాటు జల, వాయు కాలుష్యం కూడా పెరిగిపోతుంది.

పర్యావరణానికి ముప్పు

ప్రతి ఒక్కరి జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగం అయిపో యింది. ప్లాస్టిక్ వస్తువులు వివిధ డిజైన్‌లలో దొరుకుతుండడం, తక్కువ ధరకే అందుబాటులో ఉండడం, మట్టి పాత్రలతో పోలిస్తే ఎక్క తరబడి వస్తుండడంతో యువత ప్లాస్టిక్ వైపే మొగ్గుచూ పుతున్నారు. కేవలం పండుగల సమయంలో అయినా ప్లాస్టిక్‌ను నిషేధించి మట్టి కుండలు, మట్టి పాత్రలు వాడితే ఉపయోగకరంగా ఉంటుందని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. అలాగే కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న పేదలకు ఆర్థిక బాసట కల్పించొచ్చని పేర్కొంటున్నారు.

ఉపాధి లేకుండా పోయింది

ఒకప్పుడు కుమ్మరోళ్లు తయారుచేసే వస్తువు లకు చాలా డిమాండ్ ఉండేది. ఏ పండుగైనా, పబ్బమైనా మా ఇంటి దగ్గరికి వచ్చి మట్టి పాత్రలు తీసుకెళ్లే వారు. ప్రస్తుతం ప్లాస్టిక్ వస్తు వుల వినియోగం పెరగడం, వివిధ డిజైన్లలో లభిస్తుండడంతో ప్రజలు ప్లాస్టిక్‌నే అధికంగా కొంటున్నారు. ప్లాస్టిక్ వస్తువులకు డిమాండ్ పెరగడంతో మాకు ఉపాధి లేకుండా పోయింది.

–అంజిలమ్మ, నారాయణపేట

పిల్లలకు అవగాహన కల్పించాలి

ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను పిల్ల లకు విద్యార్థి దశ నుండే ఉపాధ్యాయులు వివరించాలి. వాటిగా లభిస్తున్నాయని ప్లాస్టిక్ వస్తువులను వాడితే పర్యావరణానికి పెను ముప్పు తప్పదు. మట్టి పాత్రలలో వంట వం డుకొని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజ నాలు ఉన్నాయి. ప్రజలు కూడా మట్టి పాత్ర లను ఆదరించాలి.

–రాజు, లెక్చరర్, నారాయణపేట

రేనివట్ల ప్రీమియర్ లీగ్ విజేత తీర్మలాపూర్



తీర్మలాపూర్ జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న నిర్వాహకులు

మద్దూరు: మండలంలోని రెనివట్ల గ్రామంలో నిర్వహించిన రెనివట్ల ప్రీమియర్ లీగ్ విజేతగా నారాయణపేట మండలంలోని తీర్మలాపూర్ జట్టు నిలిచింది. రన్నరప్‌గా దామరగిద్ద జట్టు నిలిచింది. గత నెల 10 నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెం ట్‌లో మద్దూరు, చింతల్‌దిన్నె, దామరగిద్ద, తీర్మలా పూర్, బీంపూర్, ఒత్తుగుండ్ల, పల్లెర్ల, ఒత్తుగుండ్లతం డా తదితర గ్రామాలకు చెందిన జట్లు పాల్గొ న్నాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో తీర్మలాపూర్, దామరగిద్ద జట్లు హోరాహోరీగా తల పడగా తీర్మలాపూర్ జట్టు విజేతగా నిలిచింది. వీరికి రూ.22వేల నగదు పురస్కారంతో పాటు ట్రోఫీని అందజేశారు. రన్నరప్‌కు రూ.11వేలు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఆనంద్, అనిల్, శ్రీని వాస్, రాజు, విజయ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న వేరుశనగ సాగు



కొత్తపల్లి శివారులో విత్తనం వేస్తున్న రైతు (ఫైల్)

- సబ్సిడీ విత్తనాల పంపిణీతో పెరిగిన సాగు విస్తీర్ణం
- అధిక వర్షాలతో అన్నదాతల ఆసక్తి

కొత్తపల్లి: నియోజకవర్గంలో యాసంగి సీజన్‌లో వేరు శనగ సాగు జోరందుకుంది. ప్రభుత్వం సబ్సిడీతో వ్యవసాయ సామగ్రి అందిస్తుండడంతో పాటు విత్త నాలు పంపిణీ చేయడంతో సాగు పనులు ఊపం దుకున్నాయి. నియోజకవర్గంలోని నాలుగు మండలా లను గమనిస్తే కోస్గి మండలంలో 2100 ఎకరాలు, మద్దూరులో 2700, కొత్తపల్లిలో 700, గుండుమాల్ మండలంలో 400 పైచిలుకు ఎకరాల్లో వేరుశనగ సాగు అవుతున్నట్లు ఏడీఏ రామకృష్ణ తెలిపారు. గత ఏడాది కంటే అధిక వర్షాలు పడడంతో రైతులు తక్కువ వ్యవధిలోనే చేతికి వచ్చే వేరుశనగపై ఆసక్తి కనబరుస్తున్నట్లు పేర్కొన్నారు.

100 శాతం సబ్సిడీతో విత్తనాలు

నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లోని రైతులకు జాతీయ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ సంస్థ సిబ్బంది 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను అందించారు. భూసంపత్తి రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. వాణిజ్య పంటలు, ఆరు తడి పం టల సాగు నుంచి రైతుల దృష్టి మరల్చే విధంగా సబ్సిడీ విత్తనాలను అందించడంతో అన్నదాతలు కూడా వేరుశనగపై దృష్టి పెట్టారు. కోస్గి మండలం లో 1000 ఎకరాలకు 450 క్వింటాళ్ల వేరుశనగలు, 300 క్వింటాళ్ల పల్లు (పల్లి) మద్దూరుకు 1250 ఎక రాలకు 562.5 క్వింటాళ్లు, కొత్తపల్లిలో 100 ఎకరా లకు 60 క్వింటాళ్ల పల్లు, గుండుమాల్ మండలా నికి 250 ఎకరాలకు గాను 150 క్వింటాళ్ల పల్లు అం దించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా వేరుశ నగ సాగు విస్తీర్ణం పెరిగింది.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నాయకులు

మక్తల్: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్క రించాలని రాష్ట్ర నాయకురాలు శారదా డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకు రాలు శారదా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు కొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం వలన అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రమాదం ఏర్పడింద న్నారు. ప్రీప్రైమరీ, పీఎంశ్రీ విద్యను అంగన్‌వాడీ లకే అప్ప జెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాల ని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5లక్షలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. అంతకుముం దు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షుడు అంజనేయులు, జిల్లా కార్యదర్శి బాలరాజ్, జిల్లా సహాయ కార్యదర్శి గోవిందురాణి తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



ధన్వాడ: మండలంలో డిగ్రీ కళాశాల భవనం నిర్మాణానికి రూ.6.10 కోట్లు మంజూరు చేయడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నారా య ణపేట జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, నరసింహారెడ్డి, నరహరి రాజేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, శివాజీ, కెంచెనరేందర్, నిరంజన్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

నేడు స్వామి దయానంద సరస్వతి వర్ధంతి

ఊట్కూరు: ఊట్కూరులోని ఆర్యసమాజ్ భవనంలో సోమవారం ఆర్యసమాజ్ వ్యవ స్థాపకుడు స్వామి దయానంద సరస్వతి వర్ధం తిని నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు కనక ప్పాల్వ, కోశి పవన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంట లకు దేవయజ్ఞం అనంతరం వర్ధంతిని పురస్క రించుకొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు.

అమరచింతలో వీధికుక్కల బెడద



అమరచింత: పట్టణంలోని పలు వార్డుల్లో వీధికు క్కలు రోజు రోజుకు పెట్రేగి పోతున్నాయి. చిన్నారు లతో పాటు యువకులపై దాడి చేసి గాయాల బారిన పడేస్తున్న వాటిని పట్టణం నుంచి తరలించలేక పోతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెలలో బీసీ కాలనీలో ఇంటి ఎదుట ఆడుకుం టున్న చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలైన చిన్నారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి చేయించారు. గత పక్షం రోజుల కిందట శ్రీకృష్ణాన గర్‌లో ఇద్దరు కుక్కకాటుకు గురయ్యారు. మటన్ మార్కెట్ పరిసరాల్లో మాత్రం శునకాలు అధికంగా ఉండడంతో అటుగా ఒంటరిగా వెళ్లాలంటే భయపడే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



వీపనగండ్ల: యువత క్రీడల్లో రాణించినప్పుడే గ్రామానికి గుర్తింపు లభిస్తుందని నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వీపీ ఎల్-2 క్రికెట్ పోటీలను ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. క్రీడాస్ఫూర్తితో ఆడి గెలుపోటము లను సమానంగా తీసుకోవాలన్నారు. అదే విధంగా తూముకుంట గ్రామంలో ఉమ్మడి మండలస్థాయి వాలీబాల్ పోటీలను ఎస్ఐ రాణి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీర య్యాదవ్, ముంత మల్లయ్యయాదవ్, రవీందర్ రెడ్డి, గోపి, యాదయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులపై చర్యలు తీసుకోవాలి



మాగనూర్ శివారులోని పొలంలో పడేసిన మద్యం సీసాలు

మాగనూర్: మండలంలో మందుబాబులు రెచ్చిపో తున్నారు. చీకటి పడితే చాలు రోడ్ల వెంట, చెట్ల కిం ద బహిరంగంగా మద్యం తాగి ఖాళీ సీసాలను పొలాల్లో వేస్తున్నారు. దీంతో పొలం దున్నే సమయంలో రైతులకు గాయాల య్యాయి. నాట్లు వేసే సమయంలో, కలుపు తీసే సమయంలో, మందులు పిచికారీ చేసే సమయం లో కూలీలకు పగిలిన సీసాలు గుచ్చుకొని కాళ్లు, చేతులు రక్తమోడుతున్నాయి. ప్రధానంగా నల్లగట్టు సమీపంలో మందిపల్లి, అడవిసత్యారం, వర్కూర్, నేరడగం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డు శివారు ప్రాంతాల్లో రోడ్ల వెంట మందుబాబులు విచ్చలవి డిగా మద్యం తాగుతున్నారని పోలీసులు దృష్టి పెట్టి మందుబాబులపై చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు, ప్రజలు కోరుతున్నారు.

వరి కోతలు ప్రారంభం



మాగనూర్: మండల వ్యాప్తంగా వరి కోతలు జోరుగా సాగుతున్నాయి. మరో రెండు, మూడు వారాల్లో దాదాపుగా వరి కోతలు పూర్తి స్థాయిలో ప్రారంభమవుతాయని వ్యవసాయశాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు గిట్టు బాటు ధర కల్పించాలని వ్యాపారుల కోరుతున్నారు.

హైస్కూల్‌లో టపాసుల స్టాల్స్ ఏర్పాటు



అమరచింత: దీపావళి సందర్భంగా పురస్కరిం చుకొని టపాసులను విక్రయించేందుకు స్థానిక పట్టణంలోని హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేశారు. విక్రయాల సందర్భంగా ఎలాంటి ప్రమా దాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలతో స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ స్వాతి సూచించారు. టీటీకే సంబంధించిన వ్యాపార లైసెన్సులను అగ్ని మాపక అధికారులు పరిశీలించి పాపులు ఏర్పా టుకు అనుమతి ఇచ్చారన్నారు. మూడురోజుల పాటు మైదానంలో టపాసులను అమ్మకానికి ఉం చుతున్నట్లు వ్యాపారులు తెలిపారు.

ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం



నర్వ: మండల కేంద్రంలోని కుర్వ లక్ష్మీనర్సిరెడ్డి నర్సింహకు చెందిన పత్తి అగ్నికి ఆహుతైంది. తన ఐదు ఎకరాలను కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశాడు. ఐదేఎకరాల పత్తిని తీయగా సంచుల్లో పెట్టి ఇం టిలోనే ఉంచుకున్నాడు. అయితే ఆదివారం విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా వైర్లు కాలి పత్తిపై పడడం తో పత్తి మొత్తం కాలిపోయింది. ఆ సమయంలో రై తు పొలంలో ఉండగా ఇంటికి వచ్చేలోపు దాదాపు క్వింటాళ్ల పత్తి కాలిపోయినట్లు బాధితుడు వాపోయా డు.ప్రభుత్వమే తనను ఆదుకోవాలని వాపోయాడు.

ఆధ్యాత్మిక గ్రంథాలపై అవగాహన

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెం గ్రామంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోలకోట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రబోధా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ.. భగవద్గీత అన్ని వేళలా మార్గదర్శనమని పేర్కొన్నారు. అనంతరం భగవద్గీత, ఆధ్యాత్మిక గ్రంథాలను పం పిణీ చేశారు. కార్యక్రమంలో కొత్తకోట కమిటీ అధ్య క్షుడు విజయభాస్కర్‌రెడ్డి, పురుషోత్తం, నరేందర్, మాసన్న, రామచంద్రయ్య, గణేష్, బాలకృష్ణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థులకు పతకాలు

మహబూబ్‌నగర్ క్రీడలు: జడ్చర్ల పట్టణంలో ఆది వారం జరిగిన నేషనల్ లెవల్ ఓపెన్ చాలెంజర్ కరాటే పోటీల్లో చిన్నదర్పల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యా ర్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ తెలిపారు. ఆయా విభాగాల్లో కె.శ్రావణి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం, పి.స్వాతి ద్వి తీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకు న్నట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యా ర్థులను కృష్ణయ్య అభినందించారు.

1న కార్తీక దీపోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మంత్ర ఫౌండేషన్ (ధార్మిక సేవా సంస్థ) ఆధ్వర్యం లో వచ్చేనెల 1న సాయంత్రం 5 గంటలకు కార్తీక దీపోత్సవం, శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తు న్నట్లు వ్యవస్థాపకులు గంగాపురం పవన్‌కుమార్ శర్మ, గంగాపురం రాజశ్రీశర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త పల్లెర్ల రా మోహనరావు, నారాయణపేటకు చెందిన శ్రీపీఠం వ్యవస్థాపకులు స్వామి కాంతానంద్ పురోహిత్ హాజరవుతారని తెలిపారు.

అత్యవసరం అయితే అవస్థలే

- మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్లు కరువు
- ఒకటికీ, రెంటికీ తప్పని ఇబ్బందులు



మాగనూర్ ప్రధాన కూడలిలో వ్యాపార సముదాయాలు

మాగనూర్: మండల కేంద్రమైన బస్టాండ్ చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా, ఆస్పత్రి ఏరియాలో పాటు ఇతర ప్రధాన కూడళ్లలో ఎలాంటి పబ్లిక్ టాయి లెట్లు లేవు. ఎండీఓ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న టాయిలెట్లు నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. స్థానిక వ్యాపార సముదాయ ప్రాంతాల్లో వ్యాపారులు, కూలీలు, రైతులు తదితరులు ప్రతిరోజు తమ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. గ్రామాల నుంచి వచ్చే వీరంతా వసతులు లేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. దీంతో, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్, పల్లె ప్రగతి కార్యక్రమాలు చేపట్టినా ఇక్కడ వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం కోసం రూ.లక్షల నిధులు మంజూరు చేస్తున్నా ప్రజాప్రతినిధులతో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీం తో ప్రజలు ఆరుబయటే కానిస్తుండడంతో ప్రధాన కూడళ్లలో దుర్వాసన వెదజల్లుతోంది. అలాగే మం డల కేంద్రం మీదుగా వెళ్లే జాతీయ రహదారి–167 మార్గంలో పబ్లిక్ టాయిలెట్లు లేవు. దీంతో బస్సు లు, ఇతర వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికు లకు ఒకటికీ, రెంటికీ ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా అంతర్రాష్ట్ర ప్రయాణికులు, మహిళలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ప్రయాణికుల అవస్థలు..

హైదరాబాద్ నుంచి మండల కేంద్రం మీదుగా రాయచూర్, గోవా లాంటి ప్రాంతాలకు నిత్యం వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు, వందల లారీల రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ వాహనాల్లో వం దలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుం టారు. రహదారి వెంట పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులకు మధ్యలో అత్య వసరమైతే ఆపుకుంటూ ఊర్లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. లేకపోతే ఆరు బయటే వెళ్లాల్సిందే.



గ్రామ పంచాయతీ కార్యాలయం (ఫైల్)

సమస్య పరిష్కరించాలి..



మండల కేంద్రంలోని జాతీయ రహదారిలో ఇరువైపులా మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికు లతో పాటు రోడ్లుపై వ్యాపా రాలు చేసే వారు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. ఈ విషయంపై గతంలో అనేక సార్లు అధికారులకు విన్నవించినా పట్టిం చుకోలేదు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రద్దీ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిం చేవిధంగా చర్యలు తీసుకోవాలి.

–కనకరాజు, బీజేపీ నాయకుడు

ఇబ్బందులు పడుతున్నాం..



ప్రధాన రహదారి వెం బడి మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపో వడంతో అత్యవసమైన ప్పు డు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యం గా ఇతర గ్రామాల నుంచి మహిళలు వ్యాపా రం, బ్యాంకు, ఆస్పత్రి అవసరాల నిమిత్తం వస్తుంటారు. కావున సంబంధిత అధికా రులు స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించి సమస్య పరిష్కరించాలి.

–ఎండీ సుల్తాన్, వ్యాపారస్తుడు

ప్రతిపాదనలు పంపించాం..



మాగనూర్ మండల కేంద్రం లోని ప్రధాన రహదారి వెంబడి మూత్రశాల, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూ రైనా స్థలం కొరత వలన నిర్మిం చలేదు. అయితే ప్రస్తుతం మం డలకేంద్రంలోనూ అదే సమస్య ఉంది. ప్రయాణి కుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నల్లగట్టు దగ్గర మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం.నిధులు రాగానే నిర్మాణం చేపడతాం.

–శ్రీనివాసులు, ఎంపీడీఓ, మాగనూర్